Registered No. HSE–49/2009-2011. [ Price : Re. 1-25 Paise.

17

ఆంధ్ర ప్రదేశ్ రాజ పత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART-I EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 376 ] HYDERABAD, MONDAY, AUGUST 3, 2009.

## NOTIFICATIONS BY GOVERNMENT

—x—

### LABOUR EMPLOYMENT, TRAINING AND FACTORIES DEPARTMENT

(Lab.II)

REVISION OF MINIMUM RATES OF WAGES IN THE EMPLOYMENT IN "COTTON CARPET WEAVING ESTABLISHMENTS" IN PART-I OF THE SCHEDULE OF THE MINIMUM WAGES ACT, 1948 – FINAL NOTIFICATION.

***[G.O.Ms. No. 66 Labour Employment Training & Factories (Lab.II), 29th July, 2009.]***

In exercise of the powers conferred by sub-section (1) of section 3 and sub-section (2) of section 5 of the Minimum Wages Act, 1948 (Central Act 11 of 1948) and of all other powers hereunto enabling and after having consulted the State Minimum Wages Advisory Board, the Governor of Andhra Pradesh hereby revises the minimum rates of wages which shall consist of basic wage and cost of living allowance as specified in column (3) of the Schedule appended to this notification as payable to each category employees specified in the corresponding entry in column (2) thereof and employed in the employment in "Cotton Carpet weaving Establishments" in Part-I of the Schedule to the Minimum wages Act, 1948 (Central Act, 11 of 1948) in the State of Andhra Pradesh, as the same having been previously notified vide G.O.Rt No.1126, Labour, Employment, Training and Factories (Lab.II) Department, dated 14-05-2007 and published in the Andhra Pradesh Gazette No.367, Part-I Extraordinary dated the 28-06-2008 as required by clause (b) of sub-section (1) of section 5 of the said Act.

2. The minimum rates of wages so fixed shall come into force with effect from the date of publication of this notification in the Andhra Pradesh Gazette.

**SCHEDULE**

NAME OF THE SCHEDULED EMPLOYMENT :: COTTON CARPET WEAVING ESTABLISHMENTS

| Sl. No. | Name of the Category | Basic Wage Rs. |
|---|---|---|
| (1) | (2) | (3) |
| 1. | Paid Secretary or Manager or any other person who is incharge of the Establishment where a unit of establishments consists of working looms | |
| | Upto 50 Looms | 5035.00 |
| | 51 to 74 Looms | 5589.00 |
| | 75 and above | 7085.00 |
| 2. | Supervisor / Maistry / Dyeing Maistry / Technical persons | 4555.00 |
| 3. | Accountant / cashier / clerk / computer operator / store keeper / salesman | 4203.00 |
| 4. | Packer / Attender / Peon / Watchman /Security guard / Bleacher / Any other category of worker not mentioned above. | 3510.00 |
| | PIECE RATE WAGES (per each knot) | |
| 5. | Carding | 21.25 |
| 6. | Cotton beater | 15.00 |
| 7. | Pirn Winder | 6.00 |
| 8. | Warping Winder / Bobbin Winder (Per Kg.) | 3.75 |
| 9. | i) Spinners 1 to 9 counts to yarn | 174.25 |
| | ii) Spinners 10 counts to yarn | 247.00 |
| | iii) For each extra count over 10 counts of yarn | 21.00 |
| 10. | Silver making | 84.50 |

| 1) | (2) | (3) |
|---|---|---|
| 11. | WEAVING WORK ON: (per Sq. Mtr.) | |
| | A) Harizontal Looms :– | |
| | i) For yarn count of 6 and below | 63.50 |
| | ii) For yarn above counts | 84.50 |
| | B) Vertical Looms: | 211.00 |
| 12. | Weavers engaged in the manufacture of pattas for folding cots and chairs | 10.50 |
| 13. | Weavers engaged on nawars or cotton tapes manufacture | 84.50 |

COST OF LIVING ALLOWANCE

The minimum basic rates of wages fixed are linked to the Consumer Price Index Numbers for the industrial workers at 537 points (Base year 1982=100 series). The Commissioner of Labour shall notify the Cost of Living Allowance for every six months i.e., 1st April and 1st October. For this purpose, the average rise in the State Industrial Workers Consumer Price Index numbers for half year ending December and June respectively shall be taken into account. For any rise in cost of price index over and above 537 points the Cost of Living Allowance shall be paid as specified below :

| | | |
|---|---|---|
| 1. | For all monthly paid workers | Rs. 6.50 per point per month |
| 2. | For all piece and daily rate workers | Rs. 0.25 paise per point per day. |

NOTE :

1. If any Categories employed in the said employment are left out, they shall not be paid less than the minimum rates of wages fixed for the category of the workers, doing similar nature of work in this employment.
2. Where piece rate workers are employed, the remuneration paid to each of them for a normal working days shall not be less than the minimum wage fixed for a general worker for 8 hours of work.
3. To arrive at a daily rate, the monthly rate shall be divided by 26, which includes the rest day wages.
4. Where the nature of work is the same, no discrimination on the payment of minimum rates of wages should be made in respect of male and female workers.
5. Where any category of employee is actually in respect of higher rate of wages than those specified above shall continue to be paid such higher wages.

**BHANWAR LAL,**
*Princicpal Secretary to Government.*

**1948, కనీస వేతనాల చట్టం - 1948, కనీస వేతనాల చట్టం అనుసూచి 1వ భాగంలోని "కాటన్ కార్పెట్ నేయు సంస్థలలో " పని చేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాల రేట్ల సవరణ - తుది ప్రకటన.**

(జి.ఓ.ఎంఎస్. నెం.66, కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ, ఫ్యాక్టరీలు (కార్మిక-II) 29-07-2009.)

1948, కనీస వేతనాల చట్టం (1948లో 11వ కేంద్ర చట్టం) 3వ విభాగపు (1)వ ఉప విభాగం, 5వ విభాగపు (2) ఉప-విభాగం ద్వారా లభ్యమయిన అధికారాలను, ఇందుకు వీలు కల్పించే అన్ని ఇతర అధికారాలను పురస్కరించుకొని, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలితో సంప్రదించిన తరువాత, ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, ఈ ప్రకటనకు జతపరిచిన అనుసూచి (2)వ గడిలోని తత్సమానమైన నమోదులో నిర్దిష్టపరిచిన ఉద్యోగుల ఒక్కొక్క వర్గానికి 1948, కనీస వేతనాల చట్టం (1948లో 11వ కేంద్ర చట్టం) అనుసూచి 1వ భాగంలో చేర్చిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో "కాటన్ కార్పెట్ నేయు సంస్థలలో " పనిచేస్తున్న ఉద్యోగులకు చెల్లించదగు (3)వ గడిలో నిర్దిష్ట పరచిన విధంగా మూలవేతనం, జీవన వ్యయ భత్యంతో కూడి ఉండే వేతనాల కనీస రేట్లను ఇందుమూలంగా సవరిస్తున్నారు. దీనిని, సదరు చట్టంలోని 5వ విభాగం (1)వ ఉప విభాగం (బి) ఖండంలో కోరిన విధంగా 14-5-2007 తేదీ గల కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ, ఫ్యాక్టరీలు (కార్మిక-II) శాఖ ఆర్‌టి.నెం.1126 జి.ఓ. ద్వారా 28-6-2008 తేదీ గల ఆంధ్రప్రదేశ్ గెజిట్ నెం.367 అసాధారణ సంచికల 1వ భాగంలో లోగడ ప్రచురించడమయింది.

2) ఈ విధంగా నిర్ణయించిన కనీస వేతనాల రేట్లు ఈ ప్రకటనను ఆంధ్ర ప్రదేశ్ గెజిటులో ప్రచురించిన తేదీనుండి అమలులోనికి రావాలి.

## అనుసూచి

**అనుసూచిత ఉపాధి పేరు : కాటన్ కార్పెట్ నేయు సంస్థలు**

| వరుస సంఖ్య | ఉద్యోగ వర్గం పేరు | మూలవేతనం (రూ.లు) |
|---|---|---|
| (1) | (2) | (3) |
| 1. | పని చేస్తున్న మగ్గాలు గల సంస్థల యూనిటులో సంస్థకు ఇన్‌చార్జిగా వుండే వేతనపు కార్యదర్శి లేదా మేనేజరు లేదా ఎవరేని ఇతర వ్యక్తి | |
| | 50 మగ్గాల వరకు | 5035.00 |
| | 51 నుండి 74 మగ్గాలకు | 5589.00 |
| | 75 అంతకన్నా ఎక్కువ మగ్గాలు | 7085.00 |
| 2. | సూపర్‌వైజర్/ మేస్త్రీ/ అద్దకం మేస్త్రీ/ సాంకేతిక వ్యక్తులు | 4555.00 |
| 3. | అకౌంటెంటు/క్యాషియర్/క్లర్కు/కంప్యూటర్ ఆపరేటరు/ స్టోర్ కీపర్/సేల్స్ మ్యాన్ | 4203.00 |
| 4. | ప్యాకర్/ అటెండరు/ప్యూను/వాచ్‌మాన్/సెక్యూరిటి గార్డు/ బ్లీచరు/పైన తెలపని ఏదేని ఇతర వర్గానికి చెందిన కార్మికుడు | 3510.00 |
| | చాల్తీ వారి రేటు వేతనాలు (క్నాటు ఒక్కింటికి) | |
| 5. | కార్డింగ్ | 21.25 |
| 6. | కాటన్ బీటర్ | 15.00 |
| 7. | పిర్న్ వైండర్ | 6.00 |
| 8. | వార్పింగ్ వైండర్/బాబిన్ వైండర్ | 3.75 |
| | (కిలో ఒక్కింటికి) | |
| 9. (i) | నూలు పడికెడు వారు నూలు 1 నుండి 9 కౌంట్ల వరకు | 174.25 |
| (ii) | నూలు పడికెడు వారు నూలు 10 కౌంట్ల వరకు | 247.00 |
| (iii) | నూలు 10 కౌంట్ల పైబడి ప్రతి అదనపు కౌంటుకు | 21.00 |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 10. | సిల్వర్ మేకింగ్ | 84.50 |
| 11. | నేత పని : | (చదరపు మీటరు ఒక్కింటికి) |
| (ఏ) | అడ్డం పోగుల మగ్గాలు :- | |
| (i) | నూలు 6 కౌంట్లు అంతకు లోబడి | 63.50 |
| (ii) | నూలుకు కౌంట్లకు | 84.50 |
| (బి) | నిలువు పోగుల మగ్గాలు : | 211.00 |
| 12. | మడత మంచాలు, కుర్చీలకు పట్టాల తయారీలో నియమితులైన నేతకారులు | 10.50 |
| 13. | నవారాలు లేదా కాటన్ టేపుల తయారీలో నియమితులైన నేతకారులు | 84.50 |

**జీవన వ్యయ భత్యం :**

పారిశ్రామిక కార్మికులకు 537 పాయింట్ల వద్ద (మూల సంవత్సరం 1982=100 సిరీసు) వినియోగదారుల ధరల సూచిక సంఖ్యలకు నిర్ణయించిన కనీస మూలవేతనపు రేట్లను అనుసంధించడమయింది. కార్మిక శాఖ కమీషనరు జీవన వ్యయ భత్యాన్ని ప్రతి ఆరు నెలలకు అంటే ఏప్రిల్ 1వ తేదీన, అక్టోబరు 1వ తేదీన ప్రకటించాలి. ఇందుకోసం వరుసగా డిసెంబరు, జూన్ మాసాలతో అంతమయ్యే అర్ధసంవత్సరం కోసం రాష్ట్ర పారిశ్రామిక వినియోగదారుల ధరల సూచిక సంఖ్యలలోని సగటు పెరుగుదలను పరిగణనలోనికి తీసుకోవాలి. 537 పాయింట్లకు పైబడి ఏదేని పెరుగుదలకు జీవన వ్యయ భత్యాన్ని ఈ దిగువ నిర్దిష్ట పరిచినట్లుగా చెల్లించాలి.

| | |
|---|---|
| 1. నెలసరి జీతపు కార్మికులందరికీ | నెలకు ప్రతిపాయింటుకు రూ. 6.50 పై. |
| 2. చాల్తీవారి దినసరి రేటు కార్మికులందరికి | ప్రతిపాయింటుకు రూ. 0.25 పై. |

**గమనిక :-**

1) ఈ ఉద్యోగాలలో నియమితులైన ఏవేని వర్గాలను వదిలి వేసినట్లయితే వారికి ఈ ఉపాధిలో సమానమైన అదే విధమైన పని వర్గంగా వున్న కార్మిక వర్గానికి నిర్ణయించిన కనీస వేతనాల రేట్ల కంటే తక్కువగా చెల్లించరాదు.

2) చాల్తీవారి రేటు కార్మికులు నియమితులైన చోట వారికి సాధారణ పని దినాలకుగానూ వారికి ఒక్కొక్కరికి చెల్లించే ప్రతిఫలం రోజుకు 8 గంటల ప్రాతిపదికపై లెక్కకట్టి అదే విధమైన పనిలో సాధారణ కార్మికునికి నిర్ణయించిన కనీస వేతనాల కంటే తక్కువ ఉండరాదు.

3) దినసరి రేట్లను లెక్కకట్టడానికి నెలసరి రేటును 26తో భాగించాలి. ఇందులో విశ్రాంతి దినం వేతనాలు చేరి వుంటాయి.

4) పని స్వభావం - ఒకటే అయినపుడు పురుష, మహిళా కార్మికులకు సంబంధించి, కనీస వేతనాల రేట్ల చెల్లింపులో విచక్షణ పాటించరాదు.

5) ఏదేని ఉద్యోగ వర్గానికి చెందిన ఉద్యోగి పైన నిర్దిష్టపరచిన దానికంటే వాస్తవంగా అధిక వేతనపు రేట్లు పొందుతున్నట్లయితే, ఆ ఉద్యోగికి అట్టి అధిక వేతనాల చెల్లింపును కొనసాగించాలి.

భన్వర్‌లాల్,
ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి.

| | | |
|---|---|---|
| ۸ | وار پنگ وائنڈر ر بابن وائنڈر | ۳٫۷۵ |
| | | فی کلوگرام |
| ۹۔ | أ) ۱ تا ۹ کاؤنٹ تک سوت کاتنا | ۱۷۴٫۲۵ |
| | ب) ۱۰ کاؤنٹ سے زائد سوت | ۲۴۷٫۰۰ |
| | ج) ۱۰ کاؤنٹ سے زائد سوت کاتنے کیلئے | ۲۱٫۰۰ |
| ۱۰ | سلور میکنگ | ۸۴٫۰۰ |
| ۱۱ | بنائی کے کارہا | فی مربع کلومیٹر |
| | (الف) اُفقی کرگھے:۔ | |
| | أ) ۶اوراس سے کم کاؤنٹ کے سوت کیلئے | ۶۳٫۵۰ |
| | ب) مذکورہ بالا کاؤنٹس سوت کیلئے | ۸۴٫۵۰ |
| | ب عمودی کرگھے | ۲۱۱٫۰۰ |
| ۱۲ | فولڈ بنگ کھاٹ اور کرسیوں کی بابت پٹوں کی تیاری میں مصروف بافندگان | ۱۰٫۵۰ |
| ۱۳ | نواریا کاٹن ٹیپس کی تیاری میں مصروف بافندگان | ۸۴٫۵۰ |

**مصارف زندگی الاؤنس**

ریاستی صنعتی مزدوروں کی بابت مقررہ اقل ترین بنیادی شروح اُجرت جو بلحاظ ۵۴۷ پوائنٹس (بنیادی سال ۱۹۸۲= ۱۰۰ متواتر سلسلہ وار) صارفین کی قیمت اشاریہ اعداد سے مربوط ہیں کمشنر برائے عمال کی جانب سے ہر چھ ماہ یعنی یکم راپریل و یکم راکتوبر کی بابت مصارف زندگی الاؤنس کا اعلان کیا جائیگا مقصد ہذا کی بابت نصف سال کے اختتام علی الترتیب ڈسمبر اور جون کی مدت کیلئے ریاستی صنعتی مزدوروں کی قیمت اشاریہ میں اوسط اضافے کے لحاظ سے محسوب کیا جائیگا ۵۴۷ پوائنٹس سے زائد قیمت اشاریہ کے کسی بھی اضافہ بابت مصارف زندگی الاؤنس ادا کیا جائیگا جیسا کہ اسکی ذیل میں صراحت کی گئی ہے۔

| | | |
|---|---|---|
| ۱۔ | ماہانہ ادائیگی کہ تمام مزدوروں کی بابت | ۶٫۵۰ فی پوائنٹ فی ماہ |
| ۲۔ | تمام یومیہ شرح پر مزدوروں کیلئے | ۰٫۱۹ پیسے فی پوائنٹ فی یوم |

**نوٹ:۔**

(۱) اگر مذکورہ بالا ملازمت میں کوئی زمرہ جات ملازمت چھوٹ گئے ہوں تو انہیں اس زمرہ ملازم کیلئے مقرر کردہ اُجرت سے کم اُجرت وہی اور اسی طرح اس ملازمت میں کام کی نوعیت کے لحاظ سے ادا نہ کی جائیگی۔

(۲) جہاں مزدور اُجرت بلحاظ کار پر مامور ہوں ان میں سے ہر ایک کو عام کام کے دن کیلئے جو معاوضہ دیا جائیگا وہ یکساں نوعیت کے کام کیلئے یومیہ ۸ گھنٹے کی اساس پر محسوب کیا گیا ہو عام مزدور کیلئے مقررہ اصل اُجرت سے کم نہ ہوگا۔

(۳) یومیہ اُجرت کو محسوب کرنے کے لئے ماہانہ اُجرت کو ۲۶ سے تقسیم کیا جائیگا جس میں آرام کے دن کی اُجرت بھی شامل رہیگی۔

(۴) جہاں کام کی نوعیت یکساں ہوتو مرد وعورت مزدور کی صورت میں اقل ترین شروح اُجرت کی ادائیگی میں کوئی امتیاز روانہ رکھا جائیگا۔

(۵) جہاں کہیں زمرہ ملازم فی الوقعی مذکورہ بالا مصرحہ کے ماسواء سے زائد اُجرتیں حاصل کرتا ہوتو ایسی زائد شروح اُجرت ہی ادا کی جاتی رہیگی۔

بھنور لال

(صدر معتمد سرکار)

Printed and Published by the Commissioner of Printing, Government of Andhra Pradesh at Government Central Press, Hyderabad.